(గతసంచిక తరువాయి)

# సీతమ్మ పెళ్లి

— శ్రీ ఘట్టి కృష్ణమూర్తి —

ఆరోజునించీ సీతమ్మకి సంబంధం కుదరదనే దిగులు పడుతున్నాడు తండ్రి. ఎవరిదగ్గిరకి వెడదామన్నా ముందుగా వాళ్ళకూడా యీ సంగతి తెలిసిపోయిందేమోననే భయంతోనే ఆరునెల్లు గడచినై. ఒకనాడు వాళ్ళకు చెప్పినవాడే పోతరాజు సంబంధం కుదిర్చాడు. కుదిరితే చాలుగదా అని. మరుమాటైనా అడగకుండా వొప్పుకున్నాడు. పెండ్లికొడుకుని చూడనైనా లేదు. మధ్యవర్తి వర్ణించినదే వర్ణన. అదే వాళ్ళు నమ్మారు

* * *

పోతరాజు ట్రైనింగ్‌లోకూడా దూకుడు హెచ్చింది. ఇంతచేసినా, చదివిచదివి పరీక్షకివెళ్లి ఆఖరి నిమిషంలో అంతా మరిచిపోయి ఠాంగ్‌న తప్పినట్లు, తీరా లగ్నంవేళ ఏం అభాసుచేస్తాడో అని అందరికీ గుండెల్లో బక్కుబక్కు మంటూనే వున్నది. దానికి తగినట్లు వీడుకూడా ఇప్పుడన్నమాట మరొకంటికి అనడుగా!

వీడి పుట్టుపూర్వోత్తరాలూ సంగతులూ అందరికీ తెలిసినా, ఎవరికివాళ్ళే మెదలకుండా వూరుకున్నారు.

"అదొక పెద్ద ప్రయోజకత్వమూ, పరమార్థమూ, అనుకుంటారు." ఇది జీవితానికి సంబంధించిన సమస్య పాపం ఆ అమ్మాయి వీడితో ఏం సుఖమనుభవిస్తుంది? అని ఒక్కడుకూడా ఆలోచించలేదు— తెలియనిదల్లా సీతమ్మ తండ్రికీ వాళ్ళకే— అయినా పెళ్ళి అవదు" అనుకున్నవాడు ఒక్కడూలేడు.

ఎందుకు జరగదు? ఎంత మంచిపని చేస్తూంటాడో అంత అధోగతిపనికూడా చెయ్యటానికి వెనుదీయడు, మనుష్యుడు. అథఃపాతాళంలోవున్న వ్యక్తిని అందనమెక్కించనూ గలడు. వీడిని కూలద్రోసి అథఃపతనం చెయ్యనూ గలడు. ఈ మధ్యవర్తిగాడి హయాములో ఇలాంటిపెళ్ళిళ్ళు ఎన్నిచెయ్యలేదు? లంచగొండి—? వాడికి యేయూలనో పెళ్లిగీత వుందట. ఆదే ఇంతపనీ చేస్తోందిట— కానిపోని ఒక పాకు పుట్టించి ఒక అమాయికురాలి జీవితాన్నిసైతం బుగ్గిపాలు చెయ్యడానికి వెనుదీయని, సంఘం?

* * *

అనుకున్నవాళ్లు పట్టలేదు. ఇవ్వాళే లగ్నం. రాత్రే పెళ్ళివారు తర్లివొచ్చారు. అది రాత్రి— తెల్లవారి ఎంతదాస్తేనుటుకు దాగుతుందా? అక్కడికి వొచ్చిన ముత్తైదువులంతా కొత్తవాళ్లే. అందులో ఒకావిడ అప్పుడే పసిగట్టింది వీళ్ళసంగతంతా "ఏమోలే కల్యాణం ఘడియల్లో నోరుజారి అనటం ఎందుకు?" అని వూరుకున్నది. అందరికీ అదే అభిప్రాయం కల్గింది. ఎవరికివారే రెండో ఆవిడకు తెలియదని మనసులో పెట్టుకుని వూరుకున్నారు. విడిదిలో తిరిగే తోటిపిల్లలంతా సీతమ్మకు చెప్పారు. ముందుగా నమ్మలేదు. ఇలాగే నలుగురు చెప్పారు. ఇక నెలా నమ్మకుండా నమ్మకుండా వుండడం? "ఇలా చెబుతారు ఏమిటా?" అని గుండెల్లో గుభేలుమని పెద్ద రాయిపడినట్లైంది. కాని ఏమీ చెయ్యలేకపోయింది. "పెండ్లి విషయంలో తనకు కూడా ఒక విధమైన స్వాతంత్ర్యం వున్నదని గ్రహించలేని అమాయిక...ముగ్ధ...హృదయ సీతమ్మ."

లగ్నంవేళ చూడబోతే అంతా గల్లంతే. ఆచమనం దగ్గరే మొదలు. అసలు దీనినంతా తప్పుకోడానికి వీలుగా ఒక ఉపాయంపన్నాడు పురోహితుడు. అదీ పనిచెయ్యలేదనుకోండి. వీడికి మొదటినించీ యివ్వబడిన ట్రైనింగ్‌లో ఆచమనం, ఆనేమాట చెప్పారో లేదో అని హఠాత్తుగా జ్ఞాపకంవచ్చింది. తనుకూడా ఆమాట చెప్పకుండా వుంటేనే బాగుం

టుందనుకున్నాడు. ఆచమనం చెయ్యమన్నట్లుగా దోప్పిలా చెయ్యిమడిచి సంజ్ఞచేశాడు. అది అర్థం చేసుకోడానికి వాడికేం ఖర్మం? పంచపాత్రెడుమంచి నీళ్లూగటగడా తాగడంమొదలుపెట్టాడు. తాంబూలంచేతికిచ్చి అవతలపెట్టమంటే ఖర్జూరకాయలు నోట్లోవేసుకున్నాడు.

ఇంక ఏమన్నామంత్రాలు పలికించాలంటే... సరిగ్గా కార్యరంగంలోకిదిగితే పలికించడం తన తరం కాదు. అవన్నీ వాడికి కొరుకుడు పడడం అంతకంటే బ్రహ్మప్రళయం. ఏమోచెబుతున్నట్లు చెవుదగ్గిర మొహంపెట్టి గొణుగుతాడు—అన్నట్టు భయింత్రీల కూడా నాలుగుమాటలుచెప్పేవుంచారు. ఇటువంటి విపరీత విపత్కరపరిస్థితులు దాపురించినప్పుడు మేళం ఆపకుండా వాయించాలని వాళ్ళకి హుకుం. లగ్నం పొడుగునా మేళాం ఏమిటంటే అది మా సాంప్రదాయమని రామబాణంలాగ వెతుక్కోకుండా ఠాంగ్న సమాధానంచెప్పేస్తారు. ఇక దానికి తిరుగులేదు—ఇదేకాదు సమయానుకూలంగా ఇటువంటి సాంప్రదాయాలు చాలా బయలుదేరినై. పెళ్ళికొడుకు అనవసరంగా ఎవరితోనూ మాట్లాడడు. ఎవరన్నా పలకరిస్తే ఇష్టమైతే సమాధానంచెబుతాడు. లేకుంటేలేదు.

మంగళసూత్రంవేళ. కర్తవ్యం వాడిమీద పెట్టి, పురోహితుడే మూడుముళ్లూవేశాడు. నెత్తిమీద బెల్లంపెట్టమని చేతికిస్తే నోట్లోవేసుకోనబోయేటట్లు కనుపించాడు. ఒక్క దెబ్బకొట్టాడు ప్రాణం విసిగి. తెరచాటున వుండడం మూలాన సీతమ్మకి ఇవన్నీ సరిగ్గా కనపడలేదు. చుట్టూవున్న వాళ్ళందరికీ నవ్వువస్తున్నా, సీతమ్మని తలుచుకుంటే పట్టరాని క్రోధంకూడా పుట్టుకొస్తోంది.

ఇక్కడికి గండం గడిచిందనుకున్నా తలంబ్రాలు అట్టాగే మిగిలిపోయినై, రెండుసార్లు కొబ్బరిచిప్పతోకొలిచి పోయించారు. వాడిమనస్తత్వానికి ఇదంతా అనవసరంగానూ చాదస్తంగానూ తోచింది కావున్ను, పళ్ళెంపళ్ళెం యెత్తి నెత్తిన కుమ్మరించి పూరుకున్నాడు—పాపం బావమరిదికి ఇదంతా ఏమీ తెలియదు. ఎక్కడో నలభైరూపాయిలు తెచ్చుకొని పొట్టపోసుకుంటున్నవాడల్లా తండ్రి కబురంపితే రేపు లగ్నమనగా ఇవ్వాళరాత్రి వొచ్చాడు. వీడి వేషాలు చూస్తే అరికాలిమంట నెత్తికెక్కింది. "ఏమిటి వీడి పిండాకూడు? అన్నాడు పక్కనున్న బాబాయ్‌తో.

మధ్యాహ్నం భోజనం దగ్గర మరోఘార్సు. చుట్టూవుండేదంతా యెక్కువమంది ఆడాళ్లే కనుక పూచికపుల్లంత అవకతవక జరిగినా అట్టే పనిగట్టేస్తారు—అన్నం వొడ్డించటం అంతాఅయినా మెతుగన్నా ముట్టుకోకుండా అట్టేకూచున్నాడు. "ఏం పోతరాజుగారికి ఆహారం చాలలేదా?" అన్నది ఒకావిడ. అందరూఘొల్లుమన్నారు. కంచెడు అన్నం వొదిలిపెట్టి చిక్కమొహంతో అక్కడినించి లేచిపోయింది సీతమ్మ. రాత్రికి పూలచెండ్లు ఆడటానికి రానేలేదు.

ఇప్పుడికి అనుకున్న కార్యం అనుకున్నట్లైందని యెందరో సంతోషించారు. వ్యాధుడివల్లో లేడిపిల్ల పడినట్లు పాపమా పిచ్చిపిల్లకేం తెలుస్తుంది?—

అసలెవరు వొప్పుకుందని అన్నయ్యకు సందేహం తోచింది. తీరా విచారిస్తే తేలిందల్లామధ్యవర్తిగాడే, అసలువాడు అంతేలేదు. ఎటుపోయినాడో.

* * *

పెద్దమనిషైన పిల్లకూడా యేమో ఆశాస్త్ర మొక్కకూడా తీరుద్దామనుకున్నారు.

కథాంజలి

అన్ని హిగ్గిన్ బాథమ్సు బుక్‌స్టాల్సు లోను దొరకును. వెల 0-3-0